క్లుప్తంగా

అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

కొండపి: ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని కొండపి, మర్రిపూడి పొన్నలూరు మండలాల్లోని అంగన్‌వాడీ కార్యకర్తలు 1, ఆయాల పోస్టులు 7 ఖాళీలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సీడీపీఓ మాధవీలత ఒక ప్రకటనలో తెలిపారు. పొన్నలూరు మండలం ముప్పాళ్ళ పంచాయతీలోని వెల్లటూరులో కార్యకర్త పోస్టు (బీసీ ఏ),అంగన్‌వాడీ ఆయాలు.. మర్రిపూడి మండలంలో అయ్యప్ప రాజుపాలెం (ఓసీ), ధర్మవరం (ఓసీ), జి. అగ్రహారం (ఎస్సీ), కెల్లంపల్లి (ఎస్సీ), పొన్నలూరు మండలంలో వెంకుపాలెంలో (ఎస్టీ), పెరికిపాలెంలో (ఓసీ), కొండపి మండలంలో పెట్లూరు పంచాయతీలోని పెట్లూరు2 (ఓసీ) లకు కేటాయించినట్లు తెలిపారు. ఈనెల 23వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు కొండపిలోని ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో దరఖాస్తులు స్వీకరిస్తారన్నారు.

ఆయా పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

మర్రిపూడి: మండలంలో ఐసీడీఎస్‌లో ఖాళీగా ఉన్న 4 అంగన్‌వాడీ ఆయా పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుచరిత గురువారం తెలిపారు. అయ్యపరాజు పాలెంగ్రామంలో 1 ఆయా పోస్టు (ఓసీ జనరల్), ధర్మవరంలో 1 ఆయా (ఓసీ జనరల్), మర్రిపూడి సెక్టార్‌పరిధిలోని జి. అగ్రహారంలో ఒక ఆయా (ఎస్సీ మహిళ), పిన్నికవారిపాలెం గ్రామంలో (ఎస్సీ మహిళ) ఆయా పోస్టులు ఖాళీగా ఉన్నట్లు ఆమె తెలిపారు.

ట్రాన్స్‌ఫార్మర్లు జాగ్రత్త చేసుకోండి

మర్రిపూడి: మండలంలోని వ్యవసాయ రైతులకు సంబంధించిన ట్రాన్స్‌ఫార్మర్‌లను కొందరు గుర్తు తెలియని వ్యక్తులు పగులగొట్టి అందులో రాగివైరు అపహరించుకు పోతున్నారని విద్యుత్‌శాఖ ఏఈ సుబ్బారెడ్డి గురువారం తెలిపారు. రైతులు ఎవరి ట్రాన్స్‌ఫార్మర్‌లను జాగ్రత్త చేసుకోవాలని సూచించారు. ట్రాన్స్‌ఫార్మర్‌లకు యాంటీ థెఫ్ట్ బోల్ట్‌లను ఉపయోగించుకుంటే కొంత వరకు దొంగతనాలు నివారించవచ్చు సూచించారు. అపరిచితులు సంచరిస్తుంటే.. సమాచారాన్ని స్థానిక పోలీస్‌లు, విద్యుత్‌శాఖ సిబ్బందికి తెలియజేయాలన్నారు.

అక్రమంగా కర్ర తోలితే కఠిన చర్యలు



కర్ర ట్రాక్టర్‌ను ఆపి జరిమానా వేస్తున్న ఎస్‌ఐ కోటయ్య

పీసీపల్లి: అక్రమంగా కర్ర తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై జి. కోటయ్య అన్నారు. గురువారం పీసీపల్లి చివరిలో అక్రమంగా తరలిస్తున్న కర్రలకు ఫైన్ విధించారు. ఒక్క లైటుతో రావద్దని.. రెండు లైట్లు వేసుకోవాలని డిమ్ము.. డిప్పర్ కొట్టాలని సూచించారు. ఫారెస్ట్ అధికారులు నిర్లక్ష్యం వల్ల అనేక యాక్సిడెంట్లు అవుతున్నాయని తెలిపారు. సకాలంలో వెళ్లి అక్రమంగా తరలిస్తున్న కలపాలని ఆపాల్సిన అధికారులే నిర్లక్ష్యంగా ఉన్నారని అందుకే ఈ ప్రమాదాలు జరుగుతున్నాయని పలువురు చర్చించుకుంటున్నారు.

సీసీ రోడ్డు పనుల పరిశీలన



పానుగోడులో సీసీ రోడ్డు పనులు పరిశీలిస్తున్న తహసీల్దార్ అశోక్‌కుమార్ రెడ్డి

కనిగిరి రూరల్ (హనుమంతునిపాడు): మండలంలోని పానుగోడులో గురువారం జరిగిన రెవెన్యూ సదస్సులో 21 అర్జీలు వచ్చినట్లు తహసీల్దార్ సీహెచ్ అశోక్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి సబ్ డివిజన్ చేయాలని 8, భూ సర్వే చేయాలని డీకే పట్టాలివ్వాలని 12 వచ్చినట్లు తెలిపారు. గ్రామంలో ఏర్పాటు చేస్తున్న సీసీ రోడ్డులను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంఆర్ఐపీ పురుషోత్తం రెడ్డి, డీటీ రవిశంఖరెడ్డి, ఆర్ఐ లావణ్య, వీర్వోలు పాల్గొన్నారు.

జర్నలిస్టులపై దాడి ఖండిస్తూ నిరసన



పొన్నలూరులో తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న జర్నలిస్టులు

పొన్నలూరు: సినీ నటుడు మోహన్‌బాబు మీడియా ప్రతినిధులపై దాడి చేయడాన్ని ఖండిస్తూ పొన్నలూరులో గురువారం జర్నలిస్టులు నిరసన కార్యక్రమం చేపట్టారు. మోహన్‌బాబుపై చట్ట పరమైన చర్యలు తీసుకొని వెంటనే అరెస్ట్ చేయాలన్నారు. మున్ముందు జర్నలిస్టులపై ఇలాంటి దాడులు జరగకుండా చర్యలు చేపట్టాలని కోరారు. అనంతరం తహసీల్దార్ పుల్లారావుకు, పోలీస్‌స్టేషన్‌లో వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో జర్నలిస్టులు అజయ్, రజినీకాంత్, హుస్సేన్, కిరణ్, నరసింహారావు, గౌఫూర్, రత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

అన్నదాతల ఆందోళన



మినుము పంట



తెగులు సోకిన మినుము

- మినుముకు తెగుళ్ల బెడద
- పర్మిట్లకే పరిమితమైన అధికారులు
- సదస్సులతో సరి
- సలహాలు, సూచనలు నిల్

పీసీపల్లి: నియోజకవర్గంలో మినుము రైతులను తెగుళ్ల పట్టి పీడిస్తున్నాయి. వాటి నివారణకు సలహాలు, సూచనలు ఇచ్చేందుకు మండల స్థాయి అధికారులు ముందుకు రావడంలేదు. కనిగిరిలో 1108 హెక్టార్లు, పామూరులో 878, వెలిగండ్ల 385, హనుమంతునిపాడు 1287, సీఎస్‌పురం 427, పీసీపల్లిలో 1270 హెక్టార్లు కలిపి మొత్తం 5355 హెక్టార్లో మినుము సాగు చేశారు. ఎకరాకు రూ. 13 నుంచి రూ. 15 వేల వరకు పెట్టుబడి పెట్టారు. బాగా పండితే ఎకరాకు ఐదు నుంచి ఏడు క్వింటాళ్ల దిగుబడి రావాల్సి ఉండగా.. ఇప్పుడు రెండు, మూడు క్వింటాళ్లు కూడా వచ్చే పరిస్థితి లేకుండా పోయింది. వరుసగా వర్షాలు పడుతూనే ఉండడంతో పండాకు తెగులు వ్యాపించి సుమారు 70 శాతం మినుము పంట పోయింది. పెట్టుబడి అయినా వస్తుందో రాదో అని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

పెరిగిన పెట్టుబడులు

ప్రస్తుతం సాగు పెట్టుబడి గణనీయంగా పెరిగింది. ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్ రెడ్డి ఉన్నప్పుడు రైతు భరోసా కేంద్రంలో అన్ని మందులు దొరికేవి. ఇప్పుడు ప్రైవేటు దుకాణదారులు ఇష్టానుసారంగా దోచుకుంటున్నారు. ఎరువులు షాపులపై పర్యవేక్షణ కురవడంతో ఇష్టానుసారంగా మార్కెట్లోకి కల్తీ మందులు అమ్ముతున్నారు. గతంలో రైతు భరోసా కేంద్రాల ద్వారా ఎరువులు, పురుగుమందులు అందేవి. అయితే ప్రస్తుతం వ్యవసాయ అధికారులు మాత్రం మనం గెలుస్తుంది కార్యక్రమానికి మాత్రమే పరిమితమయ్యారు. గ్రామాల్లోకి తిరిగి రైతులు సమస్యలు పట్టించుకోవడంలేదని రైతులు చెబుతున్నారు. మినుము పర్మిట్లకే అధికారులు పరిమితం అయ్యారని, ఎప్పటికైనా స్పందించి రైతులకు అందుబాటులో ఉండాలని కోరుతున్నారు.

న్యాయం చేయాలి: దోమ వల్ల, వర్షం ఎక్కువగా పడటంతో పండగ తెగులు పడి దాదాపు దిగుబడి తగ్గిపోతోంది. పెట్టుబడిన వస్తుందో రాదో. ప్రభుత్వం ఆలోచించి న్యాయం చేయాలి.
మూల నాగేశ్వరరావు

కదం తొక్కిన జగనన్న సైనికులు



వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నేతలు



కారుమూరి, చెవిరెడ్డి, బూచేపల్లి, జడ్పీచైర్మన్, దద్దాల, చింతలచెరువు, కదిరి, బన్నీకి సత్కారం

కనిగిరి రూరల్ (హనుమంతునిపాడు): కనిగిరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమావేశం గురువారం కనిగిరి పవిత్ర ఫంక్షన్ హాలులో గురువారం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ దద్దాల నారాయణయాదవ్ సభాధ్యక్షతన జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథులుగా వచ్చిన ఉమ్మడి ప్రకాశం జిల్లా రీజనల్ కోర్డినేటర్, మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు, ఒంగోలు పార్లమెంట్ రీజనల్ కోఆర్డినేటర్, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు, దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, కనిగిరి ఇన్‌చార్జ్ దద్దాల నారాయణయాదవ్, రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కదిరి బాబూరావులకు స్థానిక నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి, వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. నాయకులను ఘనంగా సన్మానించారు.

కార్యక్రమంలో పీడీసీసీబి మాజీ చైర్మన్ వైఎం ప్రసాదరెడ్డి, కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, వైస్ చైర్మన్‌లు పులి శాంతిగోవర్ధన్ రెడ్డి, ఆర్.మాణిక్యరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ సీహెచ్ సాల్మన్‌రాజు, ఎంపీపీలు దంతులూరి ప్రకాశం, గంగసాని లక్ష్మి, గాయం సావిత్రి, మూడమంచు వెంకటేశ్వర్లు, జెడ్పీటీసీలు మడతల కస్తూరిరెడ్డి, చప్పిడి సుబ్బయ్య, జెడ్పీటీసీల సంఘం జిల్లా అధ్యక్షుడు గుంటక తిరుపతిరెడ్డి, పెద్దిరెడ్డి లక్ష్మీకాంతం, ఓకే రెడ్డి, మేకల శ్రీనివాసులు యాదవ్, పలు విభాగాల నేతలు గంగసాని హుసేన్‌రెడ్డి, యక్కంటి శ్రీనివాసులు రెడ్డి, గజ్జల వెంకటరెడ్డి, గోపవరపు బొర్రారెడ్డి, భువనగిరి వెంకటయ్య, నాయకులు పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ పెరుగు మురళీకృష్ణ, మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, గాయం ఈశ్వరమ్మ, కౌన్సిలర్‌లు తమ్మినేని సుజాతారెడ్డి, కటికల వెంకటరత్నం, పిల్లి లక్ష్మీనారాయణరెడ్డి, కాకర్ల వెంకటేశ్వర్లు, గోవర్ధన్ రెడ్డి, షేక్ బుజ్జి, యం.శ్రీహరి రెడ్డి, గోబ్బెళ్ల శ్రీను, క్రిష్టారెడ్డి, స్వర్ణ ఏడుకొండలు, పి.జయరామిరెడ్డి, భూమిరెడ్డి కొండారెడ్డి, భవనం కష్టారెడ్డి, గురుప్రసాద్, కల్లూరి రామిరెడ్డి, అంబటి కొండారెడ్డి, యాదాల సాయికిరణ్, గట్లా విజయ బాస్కర్‌రెడ్డి, ఇర్రి కష్టారెడ్డి, షేక్.గయాజ్, పాలుగుళ్ల మల్లికార్జునరెడ్డి, దుగ్గిరెడ్డి జయరెడ్డి, బైరెడ్డి తిరుపతిరెడ్డి, ఆదినారాయణరెడ్డి, పి.బాస్కర్‌రెడ్డి, పలువురు వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు,సర్పంచ్‌లు, నాయకులు పాల్గొన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న నాయకులు

ఘనంగా వైఎస్సార్ విగ్రహావిష్కరణ



వైఎస్సార్ విగ్రహాన్ని ప్రారంభిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

కనిగిరి రూరల్: స్థానిక పామూరు రోడ్డు లోని మాచవరం సమీపంలో ఏంకేఆర్ పైపులు ఫ్యాక్టరీ వద్ద జెడ్పీటీసీ మడతల కస్తూరి రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని గురువారం ఘనంగా ఆవిష్కరించారు. ఒంగోలు రీజనల్ కోఆర్డినేటర్ కారుమూరి నాగేశ్వరరావు, జిల్లా పార్టీ అధ్యక్షుడు, దర్శి శాసనసభ్యుడు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, వైఎస్సార్ సీపీ కనిగిరి ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ అన్ని వర్గాల మన్ననలు పొందిన గొప్ప నేత వైఎస్సార్ అని కొనియాడారు. ఆయన తనయుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనలో ప్రతి ఇంటా సంక్షేమ కాంతులు విరుజిల్లాయన్నారు. కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు కదిరి బాబురావు, ఏపీ రెడ్డి కార్పొరేషన్ మాజీ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి, మాజీ పీడీసీసీ బ్యాంక్ చైర్మన్ ప్రసాద్ రెడ్డి (బన్ని), మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, కటికల వెంకటరత్నం, కో ఆప్షన్ రహీం, వైస్ ఎంపీపీలు లక్కిరెడ్డి తిరుపతిరెడ్డి, ధనంజయ్, పులి శాంతి గోవర్ధన్ రెడ్డి ఆర్. మాణిక్యరావు, నాయకులు అంబటి కొండారెడ్డి, శ్రీహరి రెడ్డి, కౌన్సిలర్లు ఎంపీటీసీలు, సర్పంచులు నాయకులు పాల్గొన్నారు.

యాజమాన్య పద్ధతులపై శిక్షణ

కొండపి: మండల కేంద్రం కొండపి బోర్డు పరిధిలోని ధర్మవరం గ్రామంలో గురువారం రైతులకు ఉత్తమ యాజమాన్య పద్ధతులపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వేలం నిర్వహణ అధికారి సునీల్ కుమార్ మాట్లాడుతూ రాబోతున్న రోజుల్లో వర్షపాతం ఎక్కువగా సంభవించినట్లు అయితే పొగాకు రైతాంగం తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఆయన వివరించారు. ఐటీసీ కంపెనీ మేనేజర్ రత్నం, జీపీఏ కంపెనీ మేనేజర్ స్వాతి, బోర్డు ఫీల్డ్ ఆఫీసర్ సాగర్ మాట్లాడుతూ పొగాకు పంట నియంత్రణ దాని అవశ్యకత గురించి వివరించారు.


పూరిపాకలు దగ్ధం

కొండపి: ప్రమాదవశాత్తు పూరిపాకలు దగ్ధమైన సంఘటన మండలంలోని గుర్రప్పడియ గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గుర్రప్పడియ గ్రామం ఎస్టీ కాలనీకి చెందిన చౌటు జాలయ్య, రాపూరి అంజయ్య పాకలు ప్రమాదశావత్తు దగ్ధమవడంతో స్థానికులు మంటలను అదుపు చేశారు. అనంతరం అగ్నిమాపక, పోలీస్ సిబ్బందికి సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టామని ఎస్సై ప్రేమ్ కుమార్ తెలిపారు. సుమారు రూ.80,000 వరకు ఆస్తి నష్టం వాటిల్లిందని అగ్నిమాపక సిబ్బంది తెలిపారు.

సాగునీటి సంఘాల ఎన్నికల్లో బ్యాలెట్ విధానం

సింగరాయకొండ: మండలంలో ఈనెల 14వ తేదీ శనివారం జరిగే సాగునీటి సంఘాల ఎన్నికల్లో ప్రభుత్వం బ్యాలెట్ విధానాన్ని అమలు చేస్తుందని తహసీల్దార్ టి. రవి తెలిపారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో గురువారం సాయంత్రం సాగునీటి సంఘాల ఎన్నికలపై విలేకరుల సమావేశం నిర్వహించారు. తహసీల్దార్ రవి మాట్లాడుతూ గత ఎన్నికల విధానంలో టీసీలను, అధ్యక్షుడిని చేతులు ఎత్తే విధానం ద్వారా ఎన్నుకునే వారన్నారు. ఉదయం 8 గంటల నుంచి ఎన్నికల ప్రక్రియ ప్రారంభమవుతుందని చెప్పారు. మండలంలో సోమరాజుపల్లి-1, 2, పాకల-1,2, కలికవాయ, కనుమళ్ల, బింగినపల్లి సంఘాలకు ఎన్నికలు జగరనున్నట్లు ఆయన వివరించారు. మీడియం ఇరిగేషన్ చెరువులకు 12 మందిని, మైనర్ ఇరిగేషన్ చెరువులకు 6 టీసీలను ఎన్నుకుంటారని తెలిపారు. చివరగా ఎన్నుకున్న టీసీల్లో ఒకరిని అధ్యక్షునిగా ఎన్నుకుంటారని వివరించారు. ఈ సదస్సులో వచ్చే ఇతర అర్జీలను పరిగణనలోకి తీసుకోమని ప్రజలకు తెలిపారు. బుధ, గురువారాల్లో జరిగిన సదస్సులో కేవలం 8 చొప్పున అర్జీలు వచ్చాయని వివరించారు.

రెవెన్యూ సదస్సుకు 3 అర్జీలు



కాకుటూరివారిపాలెంలో అర్జీలు స్వీకరిస్తున్న తహసీల్దార్ ఆంజనేయులు



విరగారెడ్డిపల్లిలో మాట్లాడుతున్న తహసీల్దార్ దిలీప్‌కుమార్

హనుమంతునిపాడు: మండల పరిధి కూటాగుండ్ల గ్రామంలో గురువారం జరిగిన రెవెన్యూ సదస్సులో మొత్తం 3 అర్జీలు వివిధ సమస్యలపై వచ్చినట్లు తహసీల్దార్ దిలీప్ కుమార్ తెలిపారు. డీటీ కె.కిషోర్‌రెడ్డి, మండల సర్వేయర్ కాకర్ల రమణయ్య, దేవాదాయ శాఖ అధికారి శివశంకర్, వీఆర్వో పరుసురామ్, రెవెన్యూ సిబ్బంది షేక్ రసూల్, సైదులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

టంగుటూరు: రెవెన్యూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రామాల్లో సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ ఆంజనేయులు గురువారం తెలిపారు. కాకుటూరివారిపాలెం గ్రామంలో 30 అర్జీలు వచ్చాయని, వాటిపై విచారణ జరిపి పరిష్కరిస్తామన్నారు. డిప్యూటీ తహసీల్దార్ శ్రీనాథ్, ఆర్ఐ, వీఆర్వో, సిబ్బంది పాల్గొన్నారు.



చెరువుకొమ్ముపాలెంలో ఈశ్వర్‌రెడ్డిని పరామర్శిస్తున్న మాజీ మంత్రి సురేష్

పెదకొండయ్యకు మాజీ మంత్రి సురేష్ నివాళి

పొన్నలూరు: మండలంలోని చెన్నిపాడు గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ బీసీ నాయకుడు తన్నీరు మాల్యాద్రి తండ్రి తన్నీరు పెద్దకొండయ్య దశదిన కర్మకు, చెరువుకొమ్ముపాలెంలోని వైఎస్సార్ సీపీ నాయకులు రాచమల్లు నారాయణరెడ్డి తల్లి రాచమల్లు లక్ష్మమ్మ దశదిన కర్మకు మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ పీఏసీ సభ్యులు ఆదిమూలపు సురేష్, డాక్టర్ మాదాసి వెంకయ్య గురువారం హాజరయ్యారు. ఈ సందర్భంగా పెద్దకొండయ్య, లక్ష్మమ్మ చిత్ర పటాలకు పూలమాల వేసి సురేష్, వెంకయ్య నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు, జేసీఎస్ మండల కన్వీనర్ పల్లి తిరుపతి రెడ్డి, మాజీ మండల కన్వీనర్ పల్నాటి వెంకటేశ్వర రెడ్డి, మాజీ ఎంపీటీసీ వెన్నపూస శ్రీనివాసులురెడ్డి, అడ్వొకేట్ దారా మాధవరావు, గుత్తి భాస్కర్, గడ్డం మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

ఈశ్వర్‌రెడ్డిని పరామర్శించిన మాజీ మంత్రి సురేష్

పొన్నలూరు: మండలంలోని చెరువుకొమ్ముపాలెం గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీపీ గోపిరెడ్డి ఈశ్వర్‌రెడ్డి అనారోగ్యంతో చికిత్స పొందుతున్నారు. దీంతో మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ పీఏసీ సభ్యులు డాక్టర్ ఆదిమూలపు సురేష్ గురువారం ఇంటికి వెళ్లి ఈశ్వర్‌రెడ్డిని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు, జేసీఎస్ మండల కన్వీనర్ పిల్లి తిరుపతిరెడ్డి, మాజీ మండల కన్వీనర్ పల్నాటి వెంకటేశ్వరరెడ్డి, గడ్డం మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.



చెన్నిపాడులో నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి సురేష్, మాదాసి వెంకయ్య

కొండపి: మండలంలోని పెరిదేపి గ్రామ సర్పంచ్ అంగలకుర్తి ఏసు వర్ధన్ మాతృమూర్తి, అంగలకుర్తి సుగుణమ్మ దశదిన కర్మకు మాజీ మంత్రి, కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జ్, వైఎస్సార్ సీపీ పీఏసీ సభ్యులు ఆదిమూలపు సురేష్ గురువారం హాజరయ్యారు. అంగలకుర్తి సుగుణమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు. జేసీఎస్ కన్వీనర్ గొట్టిపాటి మురళి, పెరిదేపి గ్రామ నాయకుడు మోపర్తి నారాయణ, మల్లికార్జున, మండల నాయకులు పాల్గొన్నారు.

గోళ్లమూడికి పరామర్శ

సింగరాయకొండ: మండలంలోని పాకల పంచాయతీకి చెందిన వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు గోళ్లమూడి సుందరరామిరెడ్డిని గురువారం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి, పీఏసీ సభ్యుడు, మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ పరామర్శించారు. సుందరరామిరెడ్డి గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఎంపీటీసీ గోళ్లమూడి అశోక్‌రెడ్డి, సామంతుల రవికుమార్‌రెడ్డి, వాయిల తాతయ్య, వాయిల పున్నయ్య పాల్గొన్నారు.

రైతు పోరుబాట జయప్రదం చేయండి

- వైఎస్సార్‌సీపీ పీఏసీ సభ్యుడు డాక్టర్ ఆదిమూలపు సురేష్

సింగరాయకొండ: అన్నదాతలను దగా చేసిన కూటమి ప్రభుత్వంపై రైతులకు మద్దతుగా శుక్రవారం తలపెట్టిన రైతు పోరుబాట కార్యక్రమానికి భారీగా తరలివచ్చి జయప్రదం చేయాలని పార్టీ పీఏసీ సభ్యుడు, కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ కోరారు. స్థానిక పార్టీ క్యాంపు కార్యాలయంలో గురువారం పార్టీ నాయకులతో మాట్లాడారు. అన్నదాత సుఖీభవ అంటూ ఎన్నికల్లో ఓట్లు వేయించుకుని.. మోసం చేశారన్నారు. సూపర్ సిక్స్ హామీలు పోయాయన్నారు. అన్నదాత సుఖీభవ ఆచూకీ కనబడలేదని.. రైతులు గగ్గోలు పెడుతున్నారన్నారు. దళారీలు సిండికేట్‌గా మారి రైతులను దోచుకుంటుంటే కూటమి ప్రభుత్వం నిద్రపోతుందని ఆరోపించారు. గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో పంటల కొనుగోలు, ఇ- క్రాప్ నమోదు, ఆర్‌బీకే సేవలు, మద్దతు ధర అందిస్తే నేడు పరిస్థితి తలకిందులైందని చెప్పారు. చంద్రబాబునాయుడు 2014 లో ఏవిధంగా అయితే రుణమాఫీ అని మోసం చేశాడో అదే విధంగా మరల మోసపోయామని గుర్తించారని దీంతో పోరుబాటకు సిద్ధమవుతున్నారన్నారు. దీనికి వైఎస్సార్ సీపీ సంపూర్ణ మద్దతు తెలుపుతుందని.. రైతుల పక్షాన నిలబడి పోరాటం చేస్తామన్నారు. జరుగుమల్లి మండల అధ్యక్షుడు బత్తిన మదన మనోహరరావు, పిన్నిక శ్రీనివాసరావు, కనపర్తి శేషారెడ్డి, చుండి సురేష్, షేక లియాఖత్, షేక్ కరీం, షేక్ సుల్తాన్, షేక్ ఆబిద్ అలీ, షేక్ రహీమ్,పాల్గొన్నారు.



సింగరాయకొండ: నాయకులతో మాట్లాడుతున్న డాక్టర్ సురేష్

సీతారాముల ఆలయ నిర్మాణానికి భూమి పూజ



అర్బన్ కాలనీలో భూమి పూజలో పాల్గొని పూజలు చేస్తున్న దద్దాల నారాయణ యాదవ్



ఆలయానికి భూమి పూజ కార్యక్రమంలో రెడ్డి కార్పొరేషన్ మాజీ చైర్మన చింతల చెరువు

కనిగిరి (హనుమంతునిపాడు): కనిగిరి పరిధిలోని అర్బన్ కాలనీలో సీతారాముల నూతన ఆలయ నిర్మాణాకి ప్రత్యేక భూమి పూజను.. అర్చకుల వేద మంత్రాల నడుమ భక్తి శ్రద్ధతో కాలనీ వాసులు గురువారం నిర్వహించారు. ఈ భూమి పూజలో వైఎస్సార్ సీపీ నాయకులు, మాజీ రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతల చెరువు సత్యనారాయణరెడ్డి, కనిగిరి నియోజక వర్గ వైఎస్సార్ పార్టీ ఇన్‌చార్జి దద్దాల నారాయరణ యాదవ్‌లు భూమి పూజ, శంకు స్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాలనీ వాసులు అంతా కలిసి నూతన సీతారాముల ఆలయ నిర్మాణం చేపట్టడం ఎంతో గొప్ప కార్యక్రమం అన్నారు. ఈ నూతన సీతారాముల ఆలయ శంకుస్థాపన, భూమి పూజ కార్యక్రమ పూజలో హనుమంతునిపాడు టీడీపీ మండల అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతి రెడ్డి దంపతులు పీటల మీద కూర్చొని ప్రత్యేక ఆలయ నిర్మాణ పూజలు అర్చకుల వేద మంత్రాల నడుము పూజులు చేశారు. వైఎస్సార్ పార్టీ నాయకులు, టీడీపీ పార్టీ నాయకులు నూతన ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ స్వయం కృషితో ఎదగాలి

పీసీ పల్లి: ప్రతి ఒక్కరూ స్వయం శక్తితో ఎదగాలని ఎంపీడీఓ ప్రభాకర్ శర్మ గురువారం అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో జీవన ప్రమాణాలు వారి అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలు గురించి మండల స్థాయి సచివాలయ సిబ్బంది, మండల స్థాయి అధికారులకు సమావేశంలో పలు సూచనలు చేశారు

సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు సాధించాలి

పామూరు: సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు సాధించడానికి స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీఓ సురేష్, ఈఓఆర్డీ కేఎల్.శ్రీనివాసరావు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మజ పాల్గొన్నారు.

సస్యరక్షణ చర్యలు చేపట్టండి

పొన్నలూరు: ప్రస్తుతం వర్షాలు పడుతున్నందున పొగాకు పంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని పొగాకు బోర్డు వేలం నిర్వాహణాధికారి ఎం. కిరణ్ చంద్రశేఖర్ పేర్కొన్నారు. మండలంలోని రావులకొల్లు గ్రామంలో గురువారం పొగాకు పంటలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించారు. గ్రేడింగ్ అధికారి శివకుమార్, పీఎస్‌ఎస్ కంపెనీ ప్రతినిధి రామాంజనేయులు పాల్గొన్నారు.

నేడు మహా దీపోత్సవం



కాలభైరవస్వామి ప్రతిమ

జరుగుమల్లి(సింగరాయకొండ): జరుగుమల్లి మండలంలోని కె. బిట్రగుంట శ్రీ కాలభైరవస్వామి దేవస్థానంలో శుక్రవారం సాయంత్రం 6 గంటలకు మహా దీపోత్సవం కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త పాపిశెట్టి శ్రీనివాసరావు తెలిపారు. అరుణాచలంలో శుక్రవారం 6 గంటలకు మహాదీపోత్సవం కార్యక్రమం ఉంటుందని అదే సమయానికి ఇక్కడ కూడా నిర్వహిస్తామని వివరించారు.

సేవలకు సత్కారం

కొండపి: మమత స్వచ్ఛంద సేవ సంస్థకు గురువారం కోనసీమ జిల్లా, పి గన్నవరం సాయితేజ ఉన్నత పాఠశాల ఆవరణంలో నిర్వహించిన గద్దర్ జాతీయ సేవ పురస్కారం లభించింది. పేదలకు ఉచితంగా సేవలు అందజేస్తున్న.. కొండపికి చెందిన లక్ష్మీ నరసింహ ట్రస్ట్ చైర్మన్ యల్లావుల కొండారెడ్డిని శాలువాతో సత్కరించి షీల్డు అందజేసినట్లు ఆయన తెలిపారు. గద్దర్ కుమార్తె డా. వెన్నెల గద్దర్, గన్నవరం శాశన సభ్యుడు గిండి సత్యనారాయణ పాల్గొన్నారు.